ఎన్నికలకు సహకరించాలి

భీమారం, ఏప్రిల్ 14 : పార్లమెంట్ ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు అందరూ సహకరించాలని మండలంలోని కొత్తపల్లి గ్రామస్తులకు ఎస్ఐ రాములు సూచించారు. అసాంఘిక కార్యకలాపాలు నిర్వహిస్తే పోలీసులకు సమాచారం అందించాలని తెలిపారు. సైబర్ మోసాలపై అప్రమతంగా ఉండాలని సూచించారు. ఆరెపల్లి నుంచి కొత్తపల్లి రోడ్లపై బ్రిడ్జిలు, కల్వర్టులను తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ భూమన్న, కానిస్టేబుల్ మహేశ్, సీఆర్పీఎఫ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నాటు సారా పట్టివేత

కోటపల్లి, ఏప్రిల్ 14 : గ్రామాల్లో నాటు సారా తయారు చేసినా, విక్రయించినా కఠిన చర్యలు తప్పవని కోటపల్లి ఎస్ఐ రాజేందర్ హెచ్చరించారు. కోటపల్లి మండలంలోని ఆలుగామ గ్రామంలో ఆదివారం సిబ్బందితో తనిఖీలు నిర్వహించి నాటుసారా కోసం ఉపయోగించే 1200 లీటర్ల బెల్లంపానకాన్ని ధ్వంసం చేశారు. 10 లీటర్ల నాటు సారాను స్వాధీనం చేసుకున్నారు.

రైలు కింద పడి ఆత్మహత్య

బెల్లంపల్లిరూరల్, ఏప్రిల్ 14: బెల్లంపల్లి మండలంలోని సోమగూడెం కల్వరీ చర్చి సమీపంలో రైల్వేట్రాక్పై రైలు కింద పడి బన్న మల్లేశ్ (48) ఆత్మహత్య చేసుకున్నాడు. ఆత్మహత్యకు కారణాలు తెలియరాలేదు. బెల్లంపల్లి జీఆర్పీ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

ఇసుక లారీ పట్టివేత

తాండూర్, ఏప్రిల్ 14 : రవీందర్ అనే వ్యక్తికి చెందిన లారీలో అక్రమంగా ఇసుక తరలిస్తుండగా పట్టుకొని సీజ్ చేసినట్లు తాండూర్ ఎస్ఐ జగదీశ్గౌడ్ తెలిపారు. ఆదివారం రెబ్బెన నుంచి మంచిర్యాల తరలిస్తుండగా బోయపల్లి వద్ద పట్టుకొని పోలీస్ స్టేషన్కు తరలించారు. కేసు నమోదు చేసి లారీని సీజ్ చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

మట్కా కేసులో నలుగురి అరెస్ట్

మంచిర్యాల ఏసీసీ, ఏప్రిల్ 14: మంచిర్యాల పట్టణంలోని దివ్యలాడ్జిలో మట్కా ఆడుతున్న బెల్లంపల్లికి పట్టణానికి చెందిన నేర్ల రవి కుమార్, దువ్వె నితీశ్, దేవరకొండ సందీప్, కల్లపల్లి శశిని అరెస్ట్ చేసినట్లు సీఐ బన్సీలాల్ తెలిపారు. ఈ నలుగురితో పాటు లాడ్జి ఓనర్ పైన కేసును నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ పేర్కొన్నారు. వారి వద్ద రూ.2 వేల నగదు, మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED
FINANCIAL SERVICES
★రుణాలు, వ్యక్తిగత, వ్యవసాయ, వ్యాపార రుణం, అతి తక్కువ వడ్డీ రేటుతో, సిబిల్ అవసరం లేదు! NPA కూడా దరఖాస్తు చేసుకోవచ్చు. ఏజెంట్స్ కావలెను. నొవా ఫైనాన్స్. ఫోన్: 7696660523.
NT-311979_All

పాస్పోర్ట్ పోయినది
నేను గడ్డం రాజు తండ్రి గడ్డం గంగమల్లు గ్రా॥ రెవోజీపేట్, మం: దస్తురాబాద్, జి॥ నిర్మల్ తెలంగాణ నా యొక్క పాస్పోర్ట్ నెం. T4806250 గల పాస్పోర్ట్ రెవోజీపేట్ గ్రామము నుండి దస్తురాబాద్ కు బైక్ పై ప్రయాణించగా మార్గమధ్యలో పడిపోయినది. ఎవరికైన దొరికినచో ఈ క్రింది నెంబర్కు సంప్రదించగలరు.
CELL:7032487138

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం
200/- మాత్రమే
ప్రతి ఎక్స్ట్రా లైన్కి
50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
మంచిర్యాల: 91827 77676, ఆసిఫాబాద్: 91827 77679
నిర్మల్: 91827 77671, 91827 77677

హాజీపూర్ : చిత్ర పటానికి పూలమాల వేస్తున్న ఆర్డీవో, తహసీల్దార్

బెల్లంపల్లి : బైక్ ర్యాలీ తీస్తున్న ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయిస్ నాయకులు

కౌటాల: ఎమ్మార్సీలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేస్తున్న ఉపాధ్యాయులు

అంబేద్కర్ చూపిన మార్గంలో నడవాలి

- జయంతి వేడుకల్లో ఎమ్మెల్యేలు, కలెక్టర్లు, బీఆర్ఎస్ నాయకులు

భారతరాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చూపిన మార్గాన్ని అనుసరించి, ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలని మంచిర్యాల, కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాల్లోని ఎమ్మెల్యేలు, కలెక్టర్లు, బీఆర్ఎస్, ప్రజా సంఘాల నాయకులు పిలుపునిచ్చారు. అంబేద్కర్ 133వ జయంతి సందర్భంగా ఆదివారం ఆయన చిత్రపటాలు, విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

మంచిర్యాల నియోజకవర్గంలో..

మంచిర్యాలటౌన్, ఏప్రిల్ 14: మంచిర్యాల జిల్లా కేంద్రంలో ఐబీ చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహానికి జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, ఎమ్మెల్యే ప్రేంసాగర్రావు, మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్రావు, బీజేపీ ఎంపీ అభ్యర్థి గోమాస శ్రీనివాస్ పూల మాలలేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ బదావత్ సంతోష్ మాట్లాడుతూ భారతదేశానికి రాజ్యాంగాన్ని అందించిన గొప్ప మహానుభావుడు అంబేద్కర్ అని, దేశానికి దశ, దిశను నిర్ధేశించిన ప్రపంచ మేధావి అని కొనియాడారు. ఎమ్మెల్యే ప్రేంసాగర్రావు మాట్లాడుతూ భారతరాజ్యాంగాన్ని తన భుజస్కందాలపై వేసుకుని తయారుచేశారని, భారత రాజ్యాంగం ఇతర దేశాలకు ఆదర్శంగా నిలిచిందన్నారు. రాముడి పేరుతో దేశాన్ని ముక్కలు చేసే కుట్రలకు బీజేపీ పాల్పడుతున్నదని ఆరోపించారు. అంబేద్కర్ కృషి చేసి తెచ్చిన రిజర్వేషన్లను తొలగించేందుకు ప్రదాని మోదీ ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్రావు మాట్లాడుతూ అంబేద్కర్ ఈ దేశంలో పుట్టి ఉండక పోతే అణగారిన కులాలకు రిజర్వేషన్ ఉండేదా అని గుర్తుంచుకోవాలని, చిన్న రాష్ట్రాల ఏర్పాటుతోనే అభివృద్ధి సాధ్యపడుతుందని అంబేద్కర్ భావించారని , ఆ మేరకు కేసీఆర్ పోరాటం చేసి రాష్ట్రాన్ని సాధించారని అన్నారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని మార్చే శక్తి ఎవరికీ లేదని, ఈ విషయంలో బీజేపీ చేస్తున్న కుట్రలు సాగవన్నారు. ఈ కార్యక్రమాల్లో మున్సిపల్ చైర్మన్ ఉప్పలయ్య, మున్సిపల్ కౌన్సిలర్లు, అధికారులు, బీఆర్ఎస్ నాయకులు విజిత్రావు, అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు కాటం రాజేశం, మాలమహానాడు ఆఫ్ ఇండియారాష్ట్ర అధ్యక్షుడు జూపాక సుధీర్, నస్పూర్ పట్టణ అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు శ్రీపతి, నేతకాని సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దుర్గం రాజేశం, మాలమహానాడు వర్కింగ్ ప్రెసిడెంట్ పొట్ట మధు, ఎంఆర్పిఎస్ నాయకులు గొడిసెల దశరథం, జెట్టి చరణ్దాస్ పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలేసి నివాళులర్పించారు. జాతీయ మానవ హక్కులు, మహిళా, శిశు సంరక్షణ సమితి జిల్లా జనరల్ సెక్రటరీ కోరే శ్రీనివాస్, కొమ్మ రమేశ్, పుల్యాల రాజమౌళి, మల్లె శ్రీనివాస్, శ్రీకాంత్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు. పీఆర్టీయూ తెలంగాణ మంచిర్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ పర్వతి సత్యనారాయణ, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు డి వేణుగోపాల్, ఎస్ గంగాధర్, వీరశంకర్, రవికాంతారావు, ఓవి భారతి, శైలజ, రామకృష్ణ, కావిరి సాంబయ్య, రామ్మోహన్రెడ్డి, సంపత్కుమార్, తిరుమలేష్, తోటపల్లి భూమన్న, ఎనగందుల సాగర్, తదితరులు పాల్గొన్నారు. టీఎస్యూటీఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో నాయకులు కైలాసం, గుర్రాల రాజావేణు, బీ కిరణ్, దేవదాస్, తిరుపతి, ఎం ఆగాచారి, దిలీప్, లక్ష్మీరాజం పాల్గొన్నారు.

హాజీపూర్, ఏప్రిల్ 14 : హాజీపూర్ మండల తహసీల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆర్డీవో రాములు, డీఆర్డీవో కిషన్,తహసీల్దార్ సతీశ్ కుమార్తో కలిసి హాజరై అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మహిళా సంఘాల సభ్యులకు ఓటు హక్కుపై అవగాహన కల్పించారు. ముగ్గుల పోటీ నిర్వహించి, విజేతలతో పాటు పాల్గొన్న వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఐకేపీ ఏపీఎం రాజన్న, డీపీఎం వేణు, ఆర్డీవో కార్యాలయం ఎన్నికల డీటీ గడియారం శ్రీహరితో పాటు మండల సమాఖ్యలోని మహిళలు పాల్గొన్నారు.

టీఎన్జీవో ఆధ్వర్యంలో ..తెలంగాణ నాన్ గెజిటెడ్ ఉద్యోగుల సంఘం (టీఎన్జీవో) సంఘం కార్యాలయంలో నిర్వహించిన వేడుకల్లో జిల్లా అధ్యక్షుడు గడియారం శ్రీహరి, ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి భూముల రామ్మోహన్, అసోసియేట్ అధ్యక్షుడు శ్రీపతి బాపురావు, టీఎన్జీవో రాష్ట్ర అటవీశాఖ సెంట్రల్ ఫోరం అధ్యక్షుడు పొన్న మల్లయ్య, జిల్లా ఉపాధ్యక్షులు రాంకుమార్, కెజియా రాణి, సంయుక్త కార్యదర్శి సునీత, ప్రభు, ఆర్గనైజింగ్ సెక్రటరీ శ్రాణ్, మంచిర్యాల యూనిట్ అధ్యక్షుడు నాగుల గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

దండేపల్లి, ఏప్రిల్14: దండేపల్లి మండల కేంద్రంలో నిర్వహించిన వేడుకల్లో ఓయూ ప్రొఫెసర్ గాలి వినోద్కుమార్ పాల్గొన్నారు. తాళ్లపేట నుంచి యువకులు బైక్ ర్యాలీ తీసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం మండల అధ్యక్షుడు ఎల్.బాపు, ఆర్య వైశ్య సంఘం మండల అధ్యక్షుడు కొత్త శ్రవణ్, లయన్స్ క్లబ్ అధ్యక్షుడు మల్లికార్జున్, పూసల సంఘం అధ్యక్షుడు చీర్ల వెంకటేశ్వర్లు, ఆశ వర్కర్ల సంఘం అధ్యక్షురాలు విజయ, దళిత, అంబేద్కర్ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

సీసీసీ నస్పూర్, ఏప్రిల్ 14: నస్పూర్ మున్సిపాలిటీలో నిర్వహించిన వేడుకల్లో సీసీసీ కార్నర్ వద్ద ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేంసాగర్రావు, మున్సిపల్ కమిషనర్ చిట్యాల సతీశ్, మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర అధ్యక్షుడు రేగుంట సునీల్ మాదిగ, జాతీయ మాల మహానాడు, సీసీఐ ఆధ్వర్యంలో సీసీసీ కార్నర్ వద్ద గర్శె రామస్వామి, జోగుల మల్లయ్య, మేకల దాసులు, తాళ్లపల్లి పునరావాసకాలనీలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు అక్కూరి సుబ్బయ్య, నాయకులు పాల్గొన్నారు.

లింగాపూర్ : అంబేద్కర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న దళిత సంఘాల నాయకులు

జన్నారం, ఏప్రిల్ 14 : మండల కేంద్రంతో పలు గ్రామాల్లో నిర్వహించిన కార్యక్రమాల్లో అంబేద్కర్ సంఘం మండల అధ్యక్షుడు సిటిమల భరత్కుమార్, దళిత సేన అద్యక్షుడు గడ్డం శ్రీనివాస్, జాడి రాజన్న, కో ఆప్షన్ సభ్యుడు మున్వర్ అలీఖాన్, అధ్యక్షుడు ముజఫర్అలీఖాన్, దముక కమలాకర్, ప్రభుదాస్, ఇందయ్య, దుమల్ల రమేశ్, కోడూరి చంద్రయ్య, గోపి సత్యనారాయణ, ప్రవీణ్, బీ ప్రకాశ్ నాయక్, ప్రశాంత్, శివ, సుధాకర్నాయక్, జాడి గంగాధర్, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

లక్షెట్టిపేట, ఏప్రిల్ 14: లక్షెట్టిపేట మండలంలోని పలు గ్రామాల్లో వేడుకలు నిర్వహించారు. ర్యాలీలు తీసి, ప్రభుత్వ దవాఖాన రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాల్లో అంబేద్కర్ సంఘం నాయకులు ఆవునూరి లచ్చన్న, చాతరాజు రాజన్న, దమ్మ నారాయణ, శనిగారపు లింగన్న, మాలెం చిన్నయ్య, చిప్పకుర్తి నారాయణ, ముల్కల్ల రాందా స్, లింగన్న, రవి, రాజు, రమేశ్, బీఆర్ఎస్ నాయకులు మున్సిపల్ వైస్ చైర్మన్ పోడేటి శ్రీనివాస్ గౌడ్, పాదం శ్రీనివాస్, చుంచు చిన్నయ్య, మెట్టు రాజు, ఆసాది పురుషోత్తం, కాంగ్రెస్ నాయకులు చెల్ల నాగముషణం, ఆరీఫ్, చింత అశోక్, రంజిత్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

బెల్లంపల్లి నియోజకవర్గంలో..

తాండూర్, 14 : తాండూర్ మండల కేంద్రంతో పాలు పలు గ్రామాల్లో నిర్వహించిన వేడుకలు, ర్యాలీల్లో అంబేద్కర్ సంఘం మండల అధ్యక్షుడు జాడి పోశం, ఎంపీటీసీలు సిరంగి శంకర్, సూరం రవీందర్రెడ్డి, రెబ్బెన యశోద, కో ఆప్షన్ సభ్యుడు రహమత్ఖాన్, నేతకాని సంఘం మండల అధ్యక్షుడు గొర్లపెల్లి విజయ్, అంబేద్కర్ సంఘం నాయకలు దుర్గం శ్రీనివాస్, గొర్లపెల్లి వెంకటేశ్, దుర్గం లక్ష్మీనారాయణ, గోమాస తిరుపతి, శివ, దుర్గం మోహన్, అంబేద్కర్, నేతకాని సంఘం నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, అన్ని పార్టీల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

నెన్నెల, ఏప్రిల్ 14 : నెన్నెల మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో నిర్వహించిన వేడుకల్లో కాంగ్రెస్ నాయకులు గట్టు మల్లేశ్, భానేశ్, ఎంపీటీసీ దాగం రమేశ్, బీఆర్ఎస్ నాయకులు రాంచందర్, శంకర్, తిరుపతి, తదితరులున్నారు.

కాసిపేట, ఏప్రిల్ 14 : కాసిపేట మండల కేంద్రంతో పలు గ్రామాల్లో నిర్వహించిన వేడుకల్లో ముత్యంపలిలో వైస్ ఎంపీపీ పూస్కూరి విక్రంరావు, మాజీ సర్పంచ్ ఆడె బాదు, మాజీ ఉప సర్పంచ్ బోయిని తిరుపతి, దాసరి శంకర్, మద్దివేని వేణు, దాగం మల్లేశ్, లంక లక్ష్మణ్, లక్ష్మణ్దాస్, గోలేటి స్వామి, వేల్పుల గంగ, రామిళ్ల కిష్టయ్య, కోమటిచేనులో మాజీ సహకార చైర్మన్ పూస్కూరి వంశీకృష్ణారావు, రాంటెంకి వాస్దేవ్, ఎంపీటీసీ చంద్రమౌళి, మాజీ సర్పంచ్ రాంటెంకి శ్రీనివాస్, మాసు సుధాకర్, దుర్గం సాగర్, సూర్య ప్రకాశ్, కాసిపేటలో అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు జాడి పోశం, సింగిల్ విండో చైర్మన్ నీలా రాంచందర్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రత్నం ప్రదీప్, అగ్గి స్వామి, సిద్ధం తిరుపతి, మైదం రమేశ్, కొండాపూర్ యాపలో తుడుందెబ్బ వర్కింగ్ ప్రెసిడెంట్ పెంద్రం హన్మంతు, ప్రధాన కార్యదర్శి కుర్సింగ తిరుపతి, సుధాకర్ రెడ్డి, రాజాగౌడ్, మహంకాళి, సోమగూడెంలో మాజీ సర్పంచ్ వేముల కృష్ణ, సంకె రవి, సపాట్ మల్లేశ్, బోగె పోశం, సిద్ధయ్య, బూడిద రమేశ్, కిరణ్, వాకర్స్, క్రీడాకారులు పాల్గొన్నారు.

ముత్యంపల్లి క్రీడా మైదానానికి అంబేద్కర్ పేరు..

కాసిపేట మండలంలోని ముత్యంపల్లిలోని తెలంగాణ క్రీడా ప్రాంగణానికి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ క్రీడా మైదానంగా నామకరణం చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ పూస్కూరి విక్రంరావు, మాజీ సర్పంచ్ ఆడె బాదు, మాజీ ఉప సర్పంచ్ బోయిని తిరుపతి, దాసరి శంకర్, నామసాని రాజు, మద్దివేణి వేణు, దాగం మల్లేశ్, గొడిశెల భీమయ్య, లంక లక్ష్మణ్, లక్ష్మణ్దాస్, గోలేటి స్వామి, వేల్పుల గంగ, రామిళ్ల కిష్టయ్య, క్రీడాకారులు పాల్గొన్నారు.

బెల్లంపల్లి, ఏప్రిల్ 14: బెల్లంపల్లి పట్టణంలోని కాంటా చౌరస్తా వద్ద అంబేద్కర్ విగ్రహానికి ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యుడు రేణికుంట్ల ప్రవీణ్, బీజేపీ ఎస్సీ మోర్చా అధ్యక్షుడు కోడి రమేశ్, టీఎన్టీయూసీ పట్టణ అధ్యక్షుడు మణిరామ్సింగ్, పలు దళిత సంఘాల నాయకులు పూలమాల వేసి నివాళులర్పించారు. 11వ వార్డులో తాజ్ బాబా సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో మున్సిపల్ చైర్పర్సన్ జక్కుల శ్వేత పాల్గొన్నారు. గురుకుల విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు, మజ్జిగ పంపిణీ చేశారు. అమ్మ ఒడి, జనహిత సేవా సమితి, బాయిజమ్మ సేవా సమితి ఆధ్వర్యంలో ముఖ్య కూడళ్ల వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

చెన్నూర్ నియోజకవర్గంలో..

చెన్నూర్, ఏప్రిల్ 14: చెన్నూర్ పాత బస్స్టాండ్లోని అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి, అంబేద్కర్ సంఘం నాయకులు,పలు పార్టీల నాయకులు, పలు ప్రజా సంఘాల నాయకులు, పలు కుల సంఘాల నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అన్నదానం చేశారు. ఎమ్మార్పీఎస్ (టీఎస్) నాయకులు నిరుపేదలకు నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ (టీఎస్) జిల్లా ఇన్చార్జి తగరం మ ధురాజ్, నాయకులు ప్రశాంత్, అశోక్, రామయ్య, సతీశ్, శేఖర్, నాగయ్య పాల్గొన్నారు.

మందమర్రి, ఏప్రిల్ 14: మందమర్రి పట్టణంలోని మార్కెట్ సమీపంలో గల అంబేద్కర్ చౌక్లో నిర్వహించిన వేడుకల్లో మ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే నల్లాల ఓదెలు, మాజీ ఎమ్మెల్సీ వెంకట్రావ్, ఈ కార్యక్రమంలో ఆలిండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర కార్యదర్శి పాత వీరస్వామి, జిల్లా కన్వీనర్ నెరువట్ల రాజలింగు, అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటీ సభ్యులు గజ్జెల చందర్, మొయ్య రాంబాబు, కనకం రవీందర్, నెరువట్ల శ్రీనివాస్, సకినాల శంకర్, ఉప్పులేటి నరేశ్, శనిగారపు కుమార్, వాసాల సంపత్, దాసరి రాజనర్సు, ఎండీ సలామొద్దీన్, నెరువట్ల దేవయ్య, కొండిళ్ళ శ్రీనివాస్, తుంగపిండి ఉపేందర్, ముల్కల్ల రాజేంద్రప్రసాద్, ఎండీ షరీఫ్, మంతెన సుమన్, కనకం రాజు, రామకృష్ణ, నెరువట్ల శశాంక్, వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

కోటపల్లి, ఏప్రిల్ 14 : కోటపల్లి తహసీల్దార్, ఎంపీడీవో కార్యాలయాలతో పాటు ఎమ్మార్పీఎస్, నేతకాని సంఘం, అంబేద్కర్ యువజన సంఘం, నేతకాని స్టూడెంట్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో వేడుకలను నిర్వహించారు. మల్లంపేట, లింగన్నపేట, రొయ్యలపల్లి గ్రామాల్లో వేడుకలు నిర్వహించారు.

భీమారం, ఏప్రిల్ 14 : మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో నిర్వహించిన వేడుకల్లో ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కలగూర రాజ్ కుమార్, జిల్లా కాంగ్రెస్ నాయకుడు పోడెటి రవి, నాయకులు గుడిమల్ల వెంకటి మేస్త్రీ, ఆత్కూరి రామ, కలగూర రమేశ్, తగురం రాజ్ కుమార్, గాలిపల్లి నాగభూషణ్, వేముల ప్రణీత్ గౌడ్, కోట రవి, గాలిపల్లి శ్రీనివాస్, చెకుర్తి సత్యనారాయణ రెడ్డి, బానోత్ అమర్ సింగ్ నాయక్, చిలకాని కనకయ్య, దరవత్ శంకర్, బోగే సమ్మయ్య, గోదారి తిరుపతి, ఓడెటి బలరాంరెడ్డి, దుర్గం స్వామి, దాసరి మణిదీపక్, బబ్లూ తదితరులు పాల్గొన్నారు.

జైపూర్, ఏప్రిల్ 14: మండల కేంద్రంతో పాటుగా పలు గ్రామాల్లో నిర్వహించిన వేడుకల్లో ఎంపీడీవో సత్యనారాయణ, ఇందారం గ్రామంలో డీఎస్పీ ఆధ్వర్యంలో చెన్నూర్ నియోజకవర్గం అధ్యక్షుడు రేగుంట రాకేశ్, దళిత సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మందమర్రి : కేక్ కట్ చేస్తున్న చెన్నూర్ ఎమ్మెల్యే వివేక్, మాజీ ఎమ్మెల్యే ఓదెలు

మందమర్రి రూరల్, ఏప్రిల్14: మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లోని పంచాయతీ కార్యాలయాల్లో నిర్వహించిన వేడుకల్లో తహసీల్దార్ చంద్రశేఖర్, ఎంపీడీవో రాజేశ్వర్, జడ్పీటీసీ వేల్పుల రవి, మాజీ సర్పంచ్లు, కార్యదర్శులు, నాయకులు పాల్గొన్నారు.

మందమర్రి ఏప్రిల్ 14: మందమర్రి పట్టణంలో నిర్వహించిన వేడుకల్లో మున్సిపల్ కమిషనర్ ఎన్.వెంకటేశ్వర్లు, తహసీల్దార్ చంద్రశేఖర్ మున్సిపల్ శానిటరీ ఇన్స్పెక్టర్ శ్యామ్సుందర్, సీనియర్ అసిస్టెంట్ వీ ప్రవీణ్కుమార్, బెక్కం ప్రసాద్, మామిడిపల్లి తిరుపతి, గోలె అశోక్ చక్రవర్తి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రామకృష్ణాపూర్, ఏప్రిల్ 14: రామకృష్ణాపూర్ మున్సిపాలిటీ పరిధిలో ప్రభుత్వ కార్యాలయాల్లో, సింగరేణి గనులు, డిపార్ట్మెంట్లు కార్యాలయాలు, వివిధ పార్టీల కార్యాలయాల్లో వేడుకలు నిర్వహించారు. చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి, సింగరేణి ఏరియా దవాఖాన ఏసీఎంవో డా. ఉష, బీఆర్ఎస్ నాయకులు, వివిధ సంఘాలు, పార్టీల నాయకులు పాల్గొన్నారు.

కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాలో..

అంబేద్కర్ కృషి మరువలేనిది

-కలెక్టర్ వెంకటేశ్ దోత్రే

ఆసిఫాబాద్ టౌన్, ఏప్రిల్ 14 : ప్రజాస్వామ్యం బలోపేతం కావడం, అసమానతలను రూపుమాపడంలో అంబేద్కర్ చేసిన కృషి మరువలేనిదని కలెక్టర్ వెంకటేశ్ దోత్రే అన్నారు. ఆదివారం అంబేద్కర్ జయంతి పురస్కరించుకొని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) దాసరి వేణు, జిల్లా రెవెన్యూ అధికారి, జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి శాఖ ఉప సంచాలకుడు జీవన్, జిల్లా పంచాయతీ అధికారి భిక్షపతి, అదనపు ఎస్పీ ప్రభాకర్తో కలిసి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసిన నివాళులర్పించారు. అనంతరం కల్టెరేట్లో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ నెల 15వ తేదీ వరకు నూతన ఓటరు నమోదుకు అవకాశం కల్పించామని, అర్హులందరూ నమోదు చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు. జిల్లా కేంద్రంలోని గురుకులాలు, పలు సంఘాల ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. బస్టాండ్ సమీపంలోని అంబేద్కర్ చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మెల్యే కోవ లక్ష్మి పూలమాల వేసి నివాళులర్పించారు. పీటీజీ గురుకులంలో వేడుకల్లో ప్రిన్సిపాల్ సురేశ్, ఆర్టీసీ డిపోలో మేనేజర్ విశ్వనాథ్, కార్యాలయాల్లో సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆసిఫాబాద్ అంబేద్కర్ చౌక్, ఏప్రిల్ 14: రాజురా గ్రామంలో నిర్వహించిన వేడుకల్లో పంచాయతీ కార్యదర్శి రాందాస్ గ్రామస్తులతో కలిసి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో విజయ్, విక్రమ్, సంజీవ్, మహేశ్, మల్లయ్య పాల్గొన్నారు.

లింగాపూర్, ఏప్రిల్ 14: లింగాపూర్ మండలంలో నిర్వహించిన వేడుకల్లో అంబేద్కర్ యువజన సంఘం నాయకులు, తదితరులున్నారు.

తిర్యాణి, ఏప్రిల్ 14 : మండలంలోని సుంగాపూర్, ఉల్లిపిట్ట, తిర్యాణి గ్రామాలతో పాటు ప్రభుత్వ కార్యాలయాల్లో నిర్వహించిన వేడుకల్లో అంబేద్కర్ యువజన సంఘం మండలాధ్యక్షుడు దుర్గం రాజయ్య, ఉపాధ్యక్షుడు జుమ్మిడి క్రిష్టయ్య, గోపాల్, ప్రధాన కార్యదర్శి జాడి భూమయ్య, కార్యదర్శి దుర్గం పవన్ కుమార్ సిబ్బంది పాల్గొన్నారు.

మండల పరిషత్ కార్యాలయంలో సూపరింటెండెంట్ సుధాకర్, తహసీల్ కార్యాలయంలో ఎంఆర్ఐ వివేక్ అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో రెవెన్యూ జూనియర్ అసిస్టెంట్ కేదరి, సిబ్బంది, ఈజీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

రెబ్బెన, ఏప్రిల్ 14 : మండలంలోని నిర్వహించిన కార్యక్రమాల్లో ఎంపీపీ జుమ్మిడి సౌందర్య, జడ్పీటీసీ వేముర్ల సంతోష్, పీఏసీఎస్ వైస్ చైర్మన్ మహేశ్ గౌడ్, ఎంపీటీసీ మధునయ్య, ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ కుందారపు శంకరమ్మ, సంఘాల ప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

జైనూర్, ఏప్రిల్ 14: జైనూర్లోని అంబేద్కర్ చౌక్, గ్రామ పంచాయతీ కార్యాలయం, జంగాంలో అంబేద్కర్ జయంతి వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో అంబేద్కర్ జయంతి ఉత్సవ అధ్యక్షుడు కాంబ్లే బాబాసాహెబ్, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ కనక యాదవ్రావ్, సహకార సంఘం చైర్మన్ హన్నుపటేల్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ఇంతియాజ్ లాలా, ఆదివాసీ సంఘం జిల్లా అధ్యక్షుడు కుడ్మెత విశ్వనాథ్, మాజీ సర్పంచ్లు, అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటీ అధ్యక్షుడు కామ్లె బాబా సాహెబ్, నాయకులు పాల్గొన్నారు.

సిర్పూర్ నియోజకవర్గంలో..

పెంచికల్ పేట్, ఏప్రిల్ 14 : మండల కేంద్రంలోని ప్రధాన వీధుల గుండా యువజన సంఘాలు డీజేలతో ర్యాలీ తీసి నృత్యం చేశారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ భక్తు రామచందర్, యువజన సంఘాలు, అంబేద్కర్ కమిటీ సభ్యులు, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

కౌటాల, ఏప్రిల్ 14 : కౌటలలోని అంబేద్కర్ విగ్రహానికి ఎంపీపీ బసార్కర్ విశ్వనాథ్ పూలమాల వేసి నివాళులర్పించారు. అదే విధంగా ఎమ్మార్సీలో ఉపాధ్యాయులు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మండల కేంద్రంలోని బస్టాండ్ నుంచి సదాశివపేట వరకు భారీ ర్యాలీ తీశారు. కార్యక్రమాల్లో ఎంపీటీసీ శిరీష, జెత్వాన్ బుద్ధ విహార్ కమిటీ అధ్యక్షుడు పత్రు, ఉపాధ్యక్షుడు కిశోర్, కోశాధికారి భీంరావ్, సంఘం నాయకులు జానికిరావు, అశోక్, గోమాజీ, గోపాల్, కుర్మదాస్, పత్రు, మారుతి, శంకర్, దౌలత్, కాంప్లెక్స్ హెచ్ఎంలు హన్మంతు, నానాజీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బెజ్జూర్, ఏప్రిల్ 14 : బెజ్జూర్తో పాటు కుకుడ, మర్తిడి, కాటెపల్లి, పోతెపల్లి, సలుగుపల్లి, పాపన్ పేట, సోమిని గ్రామాల్లో అంబేద్కర్ యువజన సంఘాల ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం, చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పంచశీల్ జెండాను ఎగుర వేసి బుద్ధ వందన ప్రార్థనలు చేశారు. కార్యక్రమంలో అంబేద్కర్ సంఘాల అధ్యక్షులు, సభ్యులు ఉపాసక, ఉపాసికలు పాల్గొన్నారు.

దహెగాం, ఏప్రిల్ 14 : మండల కేంద్రంతో పాటు ఇట్యాల, కొత్మీర్, బీబ్రా, ఐనం, హత్తిని, గిరవెల్లి, కర్జి, పీపీ రావు కాలనీ గ్రామాల్లో అంబేద్కర్ జయంతి వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, విద్యార్థినులు, సంఘాల నాయకులు పాల్గొన్నారు.

సిర్పూర్(టీ), ఏప్రిల్ 14 : పట్టణంలోని అంబేద్కర్ భవన్, జక్కాపూర్, జోర్పల్లి, పెద్దబండ, లోనవెల్లి, పారిగాం గ్రామాల్లో అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో సత్యనారాయణ, వైస్ ఎంపీపీ ఈర్ల సత్యనారాయణ, మండల కో ఆప్షన్ సభ్యుడు కీజర్హుస్సేన్, అంబేద్కర్ సంఘం నాయకులు, నాయకులు పాల్గొన్నారు.

సింగరేణి

ప్రపంచ మేధావి అంబేద్కర్

శ్రీరాంపూర్ : పూలమాల వేస్తున్న శ్రీరాంపూర్ జీఎం సంజీవరెడ్డి

సీసీసీ నస్పూర్, ఏప్రిల్ 14: డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన మేధావి అని శ్రీరాంపూర్ జీఎం సంజీవరెడ్డి పేర్కొన్నారు. ఆదివారం శ్రీరాంపూర్ జీఎం కార్యాలయంలో నిర్వహించిన జయంతి వేడుకల్లో ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి బాజీసైదా, సీఎంవోఏఐ నాయకులు చంద్రశేఖర్, ఎస్వోటూజీఎం పురుషోత్తంరెడ్డి, డీజీఎం పర్సనల్ అరవిందరావు, ఎస్సీ లైజనింగ్ అధికారి కిరణ్కుమార్, ఎస్టీ లైజనింగ్ అధికారి రాము, ఎస్సీ, ఎస్టీ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు ప్రవీణ్, కుమార్, ఎస్టీ ఎంప్లాయిస్ కార్యదర్శి రాజునాయక్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన వ్యాస రచన పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు.

ఎస్టీపీపీలో..

జైపూర్, ఏప్రిల్ 14: మండలంలోని ఎస్టీపీపీ ఆడిటోరియకంలో జయంతి వేడుకలను నిర్వహించారు. అనంతరం ఉద్యోగులు, కార్మికులతో కలిసి బైక్ ర్యాలీగా వెళ్లి పెగడపల్లి వద్ద అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి నివాళులర్పించారు. కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో చీఫ్ఆఫ్వో అండ్ఎం జైన్సింగ్, ఏజీఎం సివిల్ ప్రసాద్, ఏజీఎం ఫైనాన్స్ సుధాకర్, ఏజీఎం ఎఫ్జీడీ రమణ, డీజీఎం మదన్మోహన్, ఎస్టీ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షుడు పంతుల, లైజనింగ్ అధికారి వెంకటయ్య, భీమా, ఉద్యోగుల సంఘం నాయకులు సముద్రాల శ్రీనివాస్, ఏఐటీయూసీ నాయకులు సత్యనారాయణరెడ్డి, పీఎం రామశాస్త్రి పాల్గొన్నారు.

మందమర్రి ఏరియాలో..

మందమర్రి : పూలమాల వేస్తున్న మందమర్రి జీఎం, నాయకులు.

మందమర్రి ఏప్రిల్ 14: అంబేద్కర్ ఆశయాలను అందరూ అనుసరించాలని సింగరేణి మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ మనోహర్ అన్నారు. ఆదివారం స్థానిక గ్రీన్పార్క్లో జయంతి వేడుకలను నిర్వహించారు. అనంతరం కేక్కట్ చేసి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్వోటూ జీఎం, ప్రోగ్రాం కన్వీనర్, ప్రెసిడెంట్ ఆఫ్ ద ఫంక్షన్ ఏ.రాజేశ్వర్ రెడ్డి, ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి అక్బర్ ఆలీ, సీఎంఓఏఐ అధ్యక్షుడు ఎస్.రమేశ్, సింగరేణి ఎస్సీ, ఎస్టీ ఉద్యోగస్థుల వెల్ఫేర్ అసోసియేషన్ల నాయకులు, యూనియన్ల నాయకులు, కార్మికులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ టీబీజీకేఎస్ ఆధ్వర్యంలో..మందమర్రిలోని మార్కెట్ సమీపంలోని అంబేద్కర్ విగ్రహానికి నాయకులతో కలిసి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు జే.రవీందర్, టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు మేడిపల్లి సంపత్, నాయకులు బడికెల సంపత్, ఓ.రాజశేఖర్, ఎండీ.అబ్బాస్, బత్తుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

బెల్లంపల్లి ఏరియాలో..

రెబ్బెన: గోలేటిలో పూలమాల వేస్తున్న బెల్లంపల్లి జీఎం రవిప్రసాద్

రెబ్బెన, ఏప్రిల్ 14: బెల్లంపల్లి ఏరియాలోని గోలేటి జీఎం కార్యాలయం, ఖైరగూడ ఓసీపీ, వివిధ గనులు, డిపార్ట్మెంట్లో అంబేద్కర్ జయంతి వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో బెల్లంపల్లి ఏరియా జీఎం రవిప్రసాద్, ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి తిరుపతి, ఎస్వోటూజీఎం నరేందర్, ఏజీఎం తిరుమల్రావు, సీఎంవోఈఏ ప్రతినిధి రమేశ్రెడ్డి, పీవో ఉమాకాంత్, పీఈ వీరన్న, పర్సనల్ మేనేజర్ రెడ్డిమల్ల తిరుపతి, డీజీఎంలు, ఈఈ రాజేంద్రప్రసాద్, సీనియర్ పీవో ప్రశాంత్, వివిధ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

శాంతిఖని గని ఆవరణలో..

బెల్లంపల్లి, ఏప్రిల్ 14 : సింగరేణి కాలరీస్ ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శాంతిఖని గని ఆవరణలో శాంతిఖని గ్రూప్ ఏజెంట్ విజయేందర్, గని మేనేజర్ సంజయ్ కుమార్ సిన్హాలు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. పంచశీల జెండాను ఆవిష్కరించి కేక్ కట్ చేశారు. అనంతరం శాంతిఖని గని నుంచి కాంటా చౌరస్తా వరకు బైక్ ర్యాలీ తీశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు రాజనాల రమేశ్, నాగవర్ధన్, మందమర్రి ఏరియా కార్యదర్శి వెంకటయ్య, అధ్యక్షుడు హరీశ్, ప్రధాన కార్యదర్శి లింగాల కిరణ్, పిట్ కార్యదర్శులు దాసరి తిరుపతి గౌడ్, దాసరి శ్రీనివాస్, మాజీ అధ్యక్షుడు ఆవుల రవికిరణ్, నాయకులు సిద్ధంశెట్టి సాజన్, దుర్గం క్రాంతిలు పాల్గొన్నారు.

వివాహ వేడుకలో పాల్గొన్న జాన్సన్నాయక్

జన్నారం, ఏప్రిల్ 14 :మండలం పొనకల్ గ్రామానికి చెందిన ఎంపీపీ మాదాడి సరోజన రవీందర్రావు రెండవ కుమారుడు వివాహ వేడుకలకు బీఆర్ఎస్ ఖానాపూర్ ఇన్చార్జి భూక్యా జాన్సన్ నాయక్, మండల నాయకులు హాజరై శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ ఎర్ర చంద్రశేఖర్, వైస్ ఎంపీపీ సుతారి వినయ్, కో ఆప్షన్ సభ్యుడు మున్వర్ అలీఖాన్, ఫజల్ ఖాన్, ప్రధాన కార్యదర్శి సులువ జనార్దన్, జాడి గంగాధర్, ఉప సర్పంచ్ శ్రీనివాస్గౌడ్, టీ రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు

స్టేడియం నిర్మిస్తాం

మంచిర్యాలటౌన్, ఏప్రిల్ 14: క్రీడాకారుల సౌకర్యార్థం జిల్లాకేంద్రంలో స్టేడియం నిర్మిస్తామని మంచిర్యాల ఎమ్మెల్యే కే ప్రేంసాగర్రావు అన్నారు. ఆదివారం పాతమంచిర్యాలలోని క్రికెట్ మైదానంలో గురు అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎంపీఎల్ క్రికెట్ పోటీలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పట్టణానికి చెందిన ఎనిమిది మంది ముఖ్యులు ఎనిమిది ఫ్రాంచైజీలను ఏర్పాటుచేసి క్రీడాకారులను కొనుగోలు చేసి జట్లను ఏర్పాటుచేసి పోటీలను నిర్వహించడం అభినందించదగిన విషయమన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఉప్పలయ్య, కౌన్సిలర్లు బొలిశెట్టి సునీతకిషన్, వేములపల్లి సంజీవ్, రామగిరి బానేశ్, పూదరి సునీతప్రభాకర్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు పూదరి తిరుపతి, ఓఎంఎస్సీ సెక్రటరీ ఎర్రం ప్రభాకర్, నాయకులు హేమలత, పెంట రజిత, పుట్ట లావణ్య, బోయిని పద్మ, బొల్లం భీమయ్య, ఎడ్ల మల్లేశ్, తూముల ప్రభాకర్, గురు అకాడమీ నిర్వాహకులు బింగి దుర్గాప్రసాద్, శివకిరణ్, ప్రశాంత్, వివేక్, శ్రీనివాస్, ఆంబ్రోస్, తదితరులు పాల్గొన్నారు.

జాతీయ అగ్నిమాపక దినోత్సవం

ఆసిఫాబాద్ అంబేద్కర్చౌక్, ఏప్రిల్ 14 : జిల్లా కేంద్రంలోని అగ్నిమాపక కేంద్రం కార్యాలయంలో ఆదివారం జాతీయ అగ్నిమాపక దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. 1944 సంవత్సరంలో అమరులైన అగ్నిమాపక సిబ్బందికి నివాళులర్పించారు. కార్యక్రమంలో అగ్నిమాపక అధికారి రాజేందర్, సిబ్బంది సతీశ్, మహేశ్ పాల్గొన్నారు.